


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం | 15 మే 2025

పేజీలు 8




మృతి చెందిన పిల్లలు( ఫైల్‌ఫోటోస్)

### ఒకే కుటుంబంలో ఐదు మంది పిల్లలు

# జల సమాధి..

- వేసవి సెలవులు పిల్లలకు శాపంగా మారాయి..
- కడప జిల్లాకు చెందిన ముగ్గురు పిల్లలు .. చాగలమర్రికి ఇద్దరు పిల్లలు మృతి
- పిల్లలు మృతి చెందడంతో కుటుంబంలో .. గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** వేసవి సెలవులు పిల్లల పట్ల శాపంగా మారాయి. పాఠశాలలకు సెలవులివ్వడంతో అవ్వ తాత గారి ఊరైన వైఎస్సార్ జిల్లా, బ్రహ్మంగారి మంఠం మండలంలోని, మల్లేపల్లె గ్రామానికి రెండు రోజుల క్రితం అన్నాదమ్ములైన సుందరి వెంకట చరణ్ (15), సుందరి వెంకట పార్థు(13)లను తండ్రి వెంకట సుబ్బయ్య విడిచి వెళ్ళాడు. వీరిరువురు మరో అయిదు మంది పిల్లలతో కలిసి మిగతా 2లో





మృతి చెందిన ఐదు మంది పిల్లలు



పిల్లలు మృతి చెందడంతో రోధిస్తున్న కుటుంబ సభ్యులు

- ఒకే పార్టీకి చెందిన ఇరువర్గాల మధ్య ఘర్షణ
- పట్టించుకోని మైనింగ్ అధికారులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో జీవనది అయిన తుంగభద్ర నదిలో కర్నూలు రాజకీయ నాయకుల అనుచరుల కన్ను పడింది. దీంతో తుంగభద్ర నది వెంట ఉన్న ఇసుకను ఎక్కడబడితే అక్కడ ఇష్టానుసారంగా తోడేళ్ల మాదిరిగా ట్రాక్టర్ల తో తోడేస్తున్నారు.అధికార పార్టీకి చెందిన నాయకుల పేర్లు చెప్పి వారి అనుచరులు రెండు వర్గాలుగా విడిపోయి నిత్యం వందల ట్రాక్టర్ల ఇసుకను మిగతా 2లో



గొడవ పడుతూ ట్రాక్టర్ ముందు అడ్డంగా పడుకున్న ఓ కార్పొరేటర్ అన్న

### తుంగభద్రలో ఇసుకను

# తోడేస్తున్న తోడేళ్లు



తుంగభద్ర నదిలో ఇసుకను తోడుకుంటున్న దృశ్యం

### వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు

# కిట్లు పంపిణీ

- మే31 నుండి వేసవి క్రీడా శిక్షణా శిబిరాల నిర్వహణ
- 8-14 సంవత్సరాల విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత శిక్షణ
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



క్రీడా కిట్లను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

# చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులో మరో ఏడుగురు అరెస్టు

- ప్రధాన ముద్దాయిలు పెద్దయ్య, శీను,రాములతో పాటు వడ్డే నవీన్,మనోహర్,గోవిందు, ధనుంజయలను అరెస్టు చేసిన పోలీసులు..
- మొత్తం 11 మంది ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు..
- బాధితులు ఇచ్చిన ఫిర్యాదులో నలుగురు పై ఎటువంటి ఆధారాలు లేవన్న ఏఎస్పీ హుసేన్ పీరా..



ఏడు మంది ముద్దాయిలను అరెస్టు చూపుతున్న ఏఎస్పీ,డిఎస్పీలు

## క్యాన్సర్ ఆసుపత్రిలో సర్జరీ సేవలు ప్రారంభం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిలో సర్జరీ సేవలు ప్రారంభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి సర్జరీ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అధునాతనమైన క్యాన్సర్ చికిత్స కర్నూలులో అందబోతుందన్నారు. ఇప్పటికే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తోందన్నారు. సర్జికల్ ఆంకాలజీ, మిగతా 2లో



ఆసుపత్రిలో పూజలు చేస్తున్న దృశ్యం

# ఒకే కుటుంబంలో ఐదు మంది పిల్లలు జల సమాధి..

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం సాయంత్ర మల్లేపల్లె చేరువు వద్దకు సరదాగా ఈత కు వెళ్ళారు. అయితే వీరిరువురితో పాటు మరో ముగ్గురు చెరువు లోకి దిగి ఈత కొడుతూ ప్రమాద వశాత్తు చెరువులో మట్టి కోసం త్రవ్విన లోతైన గుంతలోకి వెళ్ళి నీళ్ళలో మునిగి పోయారు. ఈ విషయాన్ని చెరువు గట్టుపై ఉన్న ఇద్దరు పిల్లలు గమనించి గ్రామానికిచెందిన వారికి తెలిపారు.దీంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకోని, బ్రహ్మంగారి మఠం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో గజ ఈతగాళ్ళ సహాయంతో మృతి చెందిన 5మంది పిల్లల మృత దేహాలను రాత్రి 11.30 గంటల సమయంలో బయటికి వెలికి తీసారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వివరాల్లోకి వెళితే మండలంలోని పెద్ద బోధనం గ్రామానికి చెందిన సుందరి పాపన్న. సుందరి నారాయణమ్మ దంపతులకు ఒక్కగానొక్క సంతానం సుందరివెంకటసుబ్బయ్య. ఇతనికి వైఎస్సార్జజిల్లా, బ్రహ్మంగారి మఠం మండలంలోని మల్లేపల్లికి చెందిన సుందరి వెంకట భవానితో వివాహం అయ్యింది. వృత్తి రిత్యా హెూంగార్డుగా ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న వెంకట సుబ్బయ్య తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాదు పట్టణంలో భార్య వెంకట భవాని, తన ఇద్దరు పిల్లలు సుందరి వెంకట చరణ్(15), సుందరి వెంకట పార్థు(13)లు నివాసంఉంటున్నాడు. వీరురువురు అన్నా దమ్ములు పట్టణంలోని వైష్ణవి ఉన్నత పాఠశాలలో చరణ్ 9వ తరగతి, వెంకట పార్థు 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్నారు. ఎంతో అల్లారు ముద్దగా చూసుకుంటున్న ఇరువురు పిల్లలు సరదాగా ఈతకు వెళ్ళి మృత్యు వాత పడిన విఫ



మృతి చెందిన పిల్లలను చూడడానికి మృతుల ఇంటి వద్దకు చేరుకున్న గ్రామస్తులు

యాన్ని హైదరాబాద్లో ఉన్న తండ్రి వెంకట సుబ్బయ్యకు తెలపడంతో ఆయన హుటాహుటినబుధవారం ఉదయం పోద్దుటూరుకు చేరుకున్నాడు. తన తల్లి వెంకట భవానితో కలిసి 'పిల్లలిద్దరు బుధవారం హైదరాబాదు తరలి వస్తారనుకుంటే, ఇలా దుర్మరణం చెంది తమకు పుత్ర శోకాన్ని మిగిల్చారని ఆయన బోరున విలపిస్తున్నాడు.ప్రొద్దూటూరు ప్రభుత్వఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృత దేహాలను స్వగ్రామమైన పెద్దబోధనం గ్రామానికి తరలించటంతో వారిని చూడటానికి గ్రామస్తులు తండోపతండాలుగా ఇంటి వద్దకు చేరుకున్నారు. మృత దేహాలను చూసిన బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ సంఘటనతో పెద్దబోధనం గ్రామం శోక సముద్రంలో మునిగిపోయింది. పెద్ద బోధనము మృత దేహాలను చూచిన సూపర్లు సైతం కంటతడి పెట్టారు. సర్పంచ్ ముడియం శివమ్మ, ఎంపీటీసీ సభ్యులు నరసింహులు, పెద్దలు వంగల రమణారెడ్డి, వెలుగోటి వెంకటరామిరెడ్డి, వంగల నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, లుక్కని ఓబులేసు, ముడియం చిన్న నాయుడు ప్రగాఢ సంతాపాలు తెలిపారు.

# చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య కేసులో మరో ఏడుగురు అరెస్టు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఆలూరు ఇంచార్జ్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు చిప్పగిరి లక్ష్మినారాయణ హత్య కేసులో ప్రధాన ముద్దాయిలు గుమ్మనూరు నారాయణ,గౌసియా, సౌభాగ్య, రాజేష్ లతో పాటు మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఏ ఎస్పీ హుసేన్ పీరా,డిఎస్పీ వెంకట రామయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సి.ఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏ ఎస్పీ,డిఎస్పీ లు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మినారాయణ హత్య కేసులో ఇది వరకు అరెస్టు చేసిన ముద్దాయిలు గుమ్మనూరు నారాయణ,రాజేష్,గౌసియా,సౌభాగ్య లు చెప్పిన వివరాల ప్రకారం చిప్పగిరి లక్ష్మినారాయణ హత్య కేసులో మరో ఏడుగురు పాల్గొన్నట్లు తెలిపారు.రాబడిన సమాచారం మేరకు హత్యలో పాల్గొన్న నిందితులు సారా పెద్దయ్య,మేకల శీను, రాము,ధనుంజయ, మనోహర్, వడ్డే నవీన్,గోవిందు లను పెంచి కలపాడు క్రాస్ వద్ద పోలీసులు వారిని అరెస్టు చేసి విచారించగా వారు హత్యకు ఉపయోగించిన వేట కొడవలి,ఇనుప రాడ్డు లను ఉరవకొండ దారిలో ముళ్ల కంపలో పారివేసినట్లు తెలిపారు. నిందితులను తీసుకొని పారివేసిన వేట కొడవలి,ఇనుప రాడ్డు లను స్వాధీనం చేసుకొని నిందితులను కోర్టులో హాజరు పరచినట్లు ఏ ఎస్పీ హుసేన్ పీరా,డిఎస్పీ వెంకట రామయ్య లు తెలిపారు. అయితే మృతుడు లక్ష్మినారాయణ కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదులోని వ్యక్తులను టెక్నీకల్ గా విచారించగా వారి ప్రమేయం ఎక్కడా కనిపించలేదని హత్యలో పాల్గొన్న నిందితులు కూడా భాదితులు చెప్పిన వారు పాల్గొనలేదని చెప్పినట్లు ఏఎస్పి హుసేన్ పీరా తెలిపారు. అలాగే హత్యకు ఉపయోగించిన ఆయుధాలతో పాటు పారిపోవుటకు ఉపయోగించిన ద్విచక్ర వాహనం పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చిప్పగిరి లక్ష్మి నారాయణ హత్య కేసులో మొత్తం 11 మంది ప్రమేయం ఉండగా అందరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని ఇంకా సమయం ఉన్నందున ఎవరైనా ఆధారాలు ఉంటే పోలీసులకు తెలిపితే వారిపై విచారణ చేసి వారిని కూడా అరెస్టు చేస్తామని డిఎస్పీ వెంకట రామయ్య తెలిపారు.కార్యక్రమంలో ఎస్సై లు శ్రీనివాసులు, దిలీప్ కుమార్,చంద్ర,మహబూబ్ భాష లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**కల్లూరు, మేజర్న్యూస్ :** ఈ నెల 17న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లా పర్యటనను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మాధవి నగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కల్లూరు అర్బన్ 16వార్డుల టిడిపి ఇంచార్జ్లు, ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్లతో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ 17న శనివారం సిఎం చంద్రబాబునాయుడు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం మరియు నంద్యాల రోడ్డు కేంద్రీయ విద్యాలయం పక్కన ప్రజా వేదిక సభకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. కావున నియోజకవర్గంలోని ఆయా మండలాల, గ్రామ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

స్థాయి, అర్బన్ వార్డులలో నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీ దత్తాత్రేయ స్వామికి కుంభాభిషేకం

**- పీఠాధిపతికి భక్తుల తులాభారం - భక్తులకు పీఠాధిపతి ఆశీస్సులు**

**మంత్రాలయం రూరల్, మేజర్న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆదోని పట్టణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆదోని పట్టణంలో నూతనంగా పునర్నిర్మించిన శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో కుంభాభిషేకం నిర్వహించి ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో మఠం పీఠాధిపతికి తులాభారం నిర్వహించి గురువందనం సమర్పించారు. శ్రీ మఠం పీఠాధిపతి భక్తులకు ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు. పీఠాదిపతి చరిత్రాత్మక శ్రీ మంగరాయ ఆలయాన్ని సందర్శించి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.



# తుంగభద్రను ఇసుకను తోడేస్తున్న తోడేళ్లు

(మొదటి పేజీ తరువాయి)



ఇసుక కోసం గొడవ పడుతున్న ఇరు వర్గాలు

తోడుకుని సొమ్ము చేసుకుంటున్నారు. అయినా ఇది చాలందంటూ ఈ ప్రాంతం మాది..ఆ ప్రాంతం మాది..అంటూ మా ప్రాంతంలో మీరు రాకూడదంటూ నిత్యం గొడవలకు దిగుతున్నారు. ఇంత జరుగుతున్నా ఇటు పోలీసులు కానీ, అటు మైనింగ్ అధికారులు తమ ఉద్యోగాలు ఎక్కడ ఊడుతాయోనన్న భయంతో అటువైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. గత ప్రభుత్వంలో ఇసుకకు ఒక రేటు ప్రకటించి కేవలం కొన్ని రీచ్లు మాత్రమే ఏర్పాటు చేసి అక్కడ నుండి మాత్రమే ఇసుకను తోలుకోవాలని నిబంధనలు ఉండేవి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక రేటును తగ్గించి రీచ్లను ఏర్పాటు చేసింది. నదులు, కాలువల పక్కన ఉండే వారు ఇళ్లు కట్టుకోవాలనుకుంటే ఉచితంగా ఇసుకను అందిస్తుంది. అయితే దీనిని ఆసరాగా చేసుకున్న రాజకీయ నాయకుల అనుచరులు సొంతంగా ఒక్కొక్కరు పది ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకుని తమతో పాటు ట్రాక్టర్ యజమానులను కూడా తమవర్గంలో చేర్చుకుని ప్రాంతాల వారిగా యథేచ్ఛగా ఇసుకను తోడుకుని అమ్ముకుని కోట్లకు పడగెత్తుతున్నారు. కర్నూలు నగరంలో ఇది రోజురోజుకు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేవిధంగా తయారైంది. నగరంలో వన్టౌన్కు చెందిన ఓ కార్పొరేటర్ తన అన్న, తమ్ముడు కుటుంబ సభ్యులతో కలిసి ముఠాగా ఏర్పడి ఇసుకను తోడుకుని అమ్ముకుంటున్నారు. దీనిని వ్యతిరేకించిన అధికార పార్టీ సీనియర్ నాయకుని అనుచరుడు అతను కూడా ఓ వంద ట్రాక్టర్లతో ఇసుకను తోడేసుకుని సొమ్ము చేసుకోవడంతో ఇరు వర్గాల మధ్య గొడవకు దారితీసింది. అయితే ఇంత గొడవ జరిగినా వీరు పోలీస్స్టేషన్లకు వెళ్లరు. ఇటు మైనింగ్ అధికారులు కూడా పట్టించుకోవడం మానేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# క్యాన్సర్ ఆసుపత్రిలో సర్జరీ సేవలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

జనరల్ ఆంకాలజీలలో సర్జరీలను వైద్యులు చేయనున్నట్లు తెలిపారు. అత్యాధునిక పద్ధతిలో వైద్యులు అనేక సర్జరీలు చేశారన్నారు. ఈ సందర్భంగా వార్డులను పరిశీలించి వైద్యులు అందిస్తున్న సేవల పట్ల చాలా సంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు ఆసుపత్రిని రాష్ట్రంలోనే గర్వించదగ్గ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డా. ప్రకాష్, సిఎస్ఆర్ఎంఓ డా వెంకటేశ్వరరావు, అనస్థీషియా హెచ్వోడి డా విశాల, అనస్థీషియా ప్రొఫెసర్ డా రామ్ శివ నాయక్, సిఎస్ఆర్ఎంఓ డా హేమనలిని అడ్మినిస్ట్రేటర్ డా కిరణ్ కుమార్, క్యాన్సర్ ఆసుపత్రి అనస్థీషియా అసోసియేట్ ప్రొఫెసర్ డా భారతి, ప్రొఫెసర్ డా కాంచన తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు కిట్లు పంపిణీ

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** వేసవి క్రీడాశిక్షణా శిబిరాలకుఅవసరమైన కిట్లను పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, శాప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ క్రీడా శిక్షణ శిబిరాల ద్వారా 8 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల చిన్నారులకు ఉచితంగా శిక్షణను ఇచ్చి వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు. ఇందుకు గాను క్రీడా శిక్షణ శిబిరాలకు వాలీబాల్, ఫుట్బాల్, హ్యాండ్బాల్, సాఫ్ట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, యోగా, టైక్వాండో, బాక్సింగ్, కబడ్డీ, ఖోఖో, ఆర్చరీ కిట్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా ప్రతి శిక్షణా శిబిరానికి రూ.5 వేల విలువ గల క్రీడా కిట్లు, క్యాంపు ఇన్చార్జిలకు గౌరవ వేతనంగా రూ.1500, క్యాంపు నిర్వహణ నిమిత్తం రూ.500, మొత్తం 50 క్రీడా శిక్షణ శిబిరాలకు రూ.3.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో శిక్షణ తీసుకోవాల్సిన ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు క్రీడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి ఎంఎన్వీ రాజు, శిక్షకులు, క్యాంపు కోచ్లు, తదితరులు పాల్గొన్నారు.

# సంతిసేవాలాల్ మహారాజ్ను దర్శించుకున్న టీడీపీ ఇంఛార్జీ

**మంత్రాలయం రూరల్, మేజర్న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని సింగరాజహళ్ళిలో సంతి సేవాలాల్ మహారాజ్ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సింగరాజనహళ్ళి గ్రామంలో నూతనంగా నిర్మించిన సంతి సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయనకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయురోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆయన పెద్దకడుబూరు మండలం చిన్నతుంబళం, ఏరిగేరి, జాలిమంచి, ఆదోనిలో టీడీపీ నాయకుల, కార్యకర్తల వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించండి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ**



ఆరోగ్య సేవల పై రోగులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా వైద్యాధికారి

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** విలేజ్ హెల్త్ క్లినిక్ లలో అందుబాటులో ఉంటూ ప్రజలకు రోగులకు వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ వైద్య సిబ్బందికి సూచించారు. బి కోడూరు గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఎఎన్ఎమ్ లు , ఆశ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటిస్తూ రోగులకు విలేజ్ హెల్త్ క్లినిక్ ల ద్వారా ఆరోగ్య సేవలో అందజేయాలని తెలిపారు. మండల హెల్త్ ఆఫీసర్లు గ్రామాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై దృష్టి సారించాలని , సిబ్బందికి తగు సూచనలు చేసి ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమయపాలన పాటించకుండా రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం బి కోడూరులో వైద్య సేవల కోసం వచ్చిన రోగులకు వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని కోణంలో విచారించారు. గర్భవతులు, చిన్నపిల్లలు వృద్ధులకు అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ సర్వేలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ భావన రెడ్డి, ఏఎన్ఎం రాణి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ దుర్వినియోగం లేని సమాజాన్ని సాధించేందుకు కృషి

**– సెట్కూరు సిఈఓ డాక్టర్ వేణుగోపాల్**




**కల్లూరు, మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ దుర్వినియోగం లేని సమాజాన్ని సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు, సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు అందరు కలిసి కృషి చేయాలని సెట్కూరు సిఈఓ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ, జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆద్వర్యంలో బుధవారం సర్వోదయ ఐటిఐ కళాశాలలో డ్రగ్స్ దుర్వి నియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ డ్రగ్‌నైనా వాడకూడని విధంగా వాడితే అది డ్రగ్ ఎబ్యూజ్ కిందకే వస్తుందని, ప్రిస్క్రైబ్ చేసిన డ్రగ్‌ని ప్రిస్క్రైబ్ చేసిన డోస్ కంటే బాగా ఎక్కువగా తీసుకోవడం, అసలు ప్రిస్క్రైబ్ చెయ్యని డ్రగ్ వాడితే అది కూడా డ్రగ్ ఎబ్యూజ్ అవుతుందని ఇలా చేయడం ద్వారా తాత్కాలికంగా ఆనందం కలుగుతున్నా లేదా వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోవడానికి ఇలా చేస్తున్న దాని డ్రగ్ ఎబ్యూజ్ అని అంటారని వివరించారు. డ్రగ్ ఎబ్యూజ్ వల్ల ఆరోగ్యం పాడవుతుందని, కుటుంబ సభ్యులతో ప్రేమానుబంధాలు తగ్గిపోతాయని, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడుతాయని తెలిపారు. జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని, అసలేమీ నేర్చుకోలేని స్థితికి చేరుకుంటారని, ఆలోచనలు కంట్రోల్‌లో ఉండవని అందుకే విద్యార్థులు డ్రగ్స్ జోలికి పోకూడదని కోరారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి సోమశివారెడ్డి మాట్లాడుతూ డ్రగ్ వ్యాపారులు విద్యార్థుల బలహీనతలను అవకాశంగా వాడుకొని వాహకులుగా మార్చి డ్రగ్ ఊబిలోకి లాగుతున్నారని ఇటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్యామ్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ జీవరత్నం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మన మిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**– నగరపాలక మేనేజర్ చిన్నరాముడు**




క్రీడాకారులతో హేమంత్ కుమార్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో అందిస్తున్న ఈ-సేవలను నగర పౌరులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక మేనేజర్ చిన్నరాముడు సూచించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి మన మిత్ర బ్యానర్ బోర్డులను మేనేజర్ అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు అత్యంత సులువుగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిందన్నారు. వాట్సప్‌లో 9552300009ద్వారా వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, పన్ను చెల్లింపులు తదితర సేవలను ప్రతి పౌరుడు తన మొబైల్‌లోనే పొందవచ్చని తెలిపారు. దీనిని విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రతి సచివాలయం వద్ద బ్యానర్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు మేనేజర్ వెల్లడించారు.

# రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో రాణించాలి

**– క్రీడా దుస్తులు పంపిణీ చేసిన హేమంత్ కుమార్**




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లాలో ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే కర్నూలు జిల్లా క్రీడాకారులకు బుధవారం నగరంలోని బాస్కెట్‌బాల్ మైదానంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి హేమంత్ కుమార్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎల్లప్పుడు ముందుంటానని అన్నారు. క్రీడల వలన ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందన్నారు. బాస్కెట్‌బాల్ ఆడడం వలన విద్య, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పాల్గొన్నారు.

# దేవాలయ భూముల వేలం పాటలు



వేలం పాటలు జరుగుతున్న దృశ్యం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఉయ్యాలవాడలోని కోదండ రామాలయం, అగతేశ్వర ఆలయాలకు చెందిన దేవాలయ భూములకు ఎండోమెంట్ అధికారి చంద్రుడు, ఇన్‌స్పెక్టర్ గోపీ ఆధ్వర్యంలో శివాలయం వద్ద బుధవారం వేలం పాటలు నిర్వహించారు. ఈ రెండు దేవాలయాలకు కలిపి మొత్తం 51.25 ఎకరాలకు గత ఏడాది రూ. 2,22,000లకు వేలం పాటలు పాడగా ఈ సారి రూ. 2,30,500 వేలంలో రాగా రూ. 8,500 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కౌలు గడువు ఒక సంవత్సరం పాటు ఉంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పోచా రాధాకృష్ణారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, గ్రామ పెద్దలు శివరామిరెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు చిన్న వెంకటసుబ్బయ్య, రైతులు సాంబయ్య, సుబ్బరాయుడు, కర్నాటి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వేలం పాటల సందర్భంగా ఉయ్యాలవాడ ఎస్ఐ బీటీ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మెడికల్ కళాశాల క్యాంటీన్ సమస్యను పరిష్కరించాలి




ప్రిన్సిపల్‌కు వినతిపత్రం అందచేస్తున్న పిటి సాయి ప్రదీప్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాల క్యాంటీన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని కర్నూలు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పిటి సాయి ప్రదీప్ అన్నారు. బుధవారం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాల రాష్ట్రంలోనే పేరు ప్రఖ్యాతి గాంచిన కళాశాల అని ఈ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన డాక్టర్లు దేశ, విదేశాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. మెడికల్ కాలేజ్ క్యాంటీన్ విషయమై పలుమార్లు పత్రికల్లో వార్తలు రావడం జరిగిందన్నారు. రోగులు, అటెండర్స్, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు క్యాంటీన్‌కు వస్తుంటారని ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వెంటనే తమరు జోక్యం చేసుకుని వైద్యశాల పర్యవేక్షకులు, పోలీస్ శాఖ వారితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను శాంతియుతంగా రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిష్కరించాలని ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఉమెన్స్ ఫుట్‌బాల్‌కు భువనేశ్వరి, అనితలు ఎంపిక



తెలంగాణలో ఫుట్‌బాల్ లీగ్‌కు ఎంపికైన విద్యార్థినీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్థానిక బి క్యాంపులో ప్రభుత్వ మెన్ డిగ్రీ కాలేజీలో లక్ష్య క్రీడాకారుల సెంటర్‌లో ప్రతినిత్యం ఫుట్‌బాల్‌ను తర్ఫీదు పొందుతున్న క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థినీలు బి భువనేశ్వరి, జె అనితలు ఈ నెల 15నుండి తేదీ వరకు నిజామాబాద్‌లో జరగబోయే తెలంగాణ ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక పట్ల క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ఎంపిక కావడం హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రీడాకారులు చక్కటి ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రా వారు టోర్నమెంట్‌లకు ఎంపిక కావడం కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ పిడి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్య ఫుట్‌బాల్ కోచ్ బ్రహ్మ కుమార్ పాల్గొన్నారు.

# నగరమంతా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**– వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలి**

**– కమీషనర్ రవీంద్రబాబు**




పారిశుద్ధ్య పనులు చేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశామని నగర పాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని 52వార్డుల్లో ప్రత్యేక సిబ్బందితో జెసిబిలతో పూడికతీత పనులు చేపట్టామని, అలాగే హంద్రీనదిలో పేర్కొన్న ముళ్ల పొదల తొలగింపు పనులు సైతం చురుగ్గా సాగుతున్నాయన్నారు. వెలువడిన వ్యర్థాలతో రాజ్ విహార్ ఎల్లమ్మ ఆలయం నుండి బుధవార పేట వరకు హంద్రీ తీరాన బండ్ రహదారి నిర్మాణానికి వినియోగిస్తున్నామని కమీషనర్ తెలిపారు. సుద్దవాగులో వ్యర్థాల తొలగింపు పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తీసిన వ్యర్థాలను సుద్దవాగు నుండి తరలిస్తున్నామని అన్నారు. నగర ప్రజలు తమ ఇళ్లలో వెలువడే వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని కమీషనర్ ప్రజలను కోరారు. ఏవైన పారిశుద్ధ్య సమస్యలుంటే నగరపాలక హెల్ప్‌లైన్ నెంబర్ 7422992299కు లేదా పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# సంజీవనగర్ కాలనీలో కొళాయిలకు మురుగునీరు

### పట్టించుకోని నగర పంచాయతీ అధికారులు



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణంలోని సంజీనగర్ కాలనీలోని టైలర్ ఆనంద్ ఇంటి సమీపాన 150 కుటుంబాలకు ఉన్న నగర పంచాయతీ కొళాయిలకు నెల రోజులకు పైగా మురుగునీరు వస్తున్న నగర పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఎర్రగుంట్ల రాజు, నిరంజన్,కిరణ్ , రంగనాయకులు,నాగరాజు, రమేష్ ,వల్లంపాడు మధు, శ్రీనివాసులు, రమణ ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైన్ డ్రైనేజీ కాలువ కింద ఉండడం మరియు డ్రైనేజీ కాలువ దెబ్బతిని మురుగునీరు పైపులైన్ లోకి వెళ్లడంతో మురుగునీరు ఇళ్లలోకి సరఫరా అవుతుందని తెలిపారు. పంచాయతీ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .మురుగునీరు తాగడం వల్ల కాలనీ లోని చిన్నారులు, వృద్ధులు, పలువురు మహిళలు జబ్బుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికైనా డ్రైనేజీ కాలువ , దెబ్బతిన్నపైప్ లైన్ మరమ్మతు పనులు చేపట్టాలని లేకపోతే నగర పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# నాటుసారా తయారు కాకుండ చర్యలు తీసుకోవాలి

### – జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి శ్రీదేవి



మాట్లాడుతున్న డిప్యూటీ కమీషనర్ పి శ్రీదేవి



హాజరైన అధికారులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నాటుసారా రహిత గ్రామాల్లో నాటుసారా తయారు కాకుండ చర్యలు తీసుకోవాలి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ పి శ్రీదేవి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహమ్మారి నాటుసారాని జిల్లా నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవోదయ 2.0అమలు చేస్తున్న విధానం గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. సారా తయారుదారుడు, బెల్లం సరఫరాదారులపై కేసులను నమోదు చేసి వారందరిని బైండోవర్ చేయాలన్నారు. ఇప్పటికే సారా తయారు చేయడం మానుకున్న గ్రామాల్లో గడిచిన రెండు నెలల్లో కేసులు నమోదు కాని పక్షంలో వాటిని సంబంధిత గ్రామ సభల్లో గ్రామ కమిటీ తీర్మాణం ద్వారా నాటుసారా రహిత గ్రామంగా ప్రకటించాలని అలాగే ప్రతి కానిస్టేబుల్‌కు బీట్ పరిధిని నిర్ణయించడం ద్వారా విధులు సరిగా నిర్వహించేలా చూడాలన్నారు. నాటుసారా రహిత గ్రామాల్లో పర్యటించి నాటుసారా తయారు కాకుండ చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక గ్రామాల్లో దాడులు నిర్వహించేటప్పుడు అక్కడికి లా అండ్ ఆర్డర్ పోలీసుల సహాయం తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కర్ణాటక, తెలంగాణ అక్రమ మద్యంను అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ రావిపాటి హనుమంతరావు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్‌బాబు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు డి రామకృష్ణారెడ్డి, రాముడు, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మౌళిక వసతుల కొరకు నివేదికలు తయారు చేయండి

### మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజల మౌళిక వసతులు, సదుపాయాల కొరకు నివేదికలను తయారు చేయాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పాతబస్టాండ్ నందు రూ.6కోట్ల నిధులతో నూనంగా నిర్మిస్తున్నటువంటి వెజిటబుల్ మార్కెట్ మొదటి అంతస్తులో జరుగుతున్నటువంటి పనులు మరో పదిరోజుల్లో పూర్తి అవుతాయని, ఓపెన్ ఆక్షన్ ద్వారా ప్రజలకు కేటాయించాలని, రాబోయే కౌన్సిల్ సమావేశంలో దీనికి ఆమోదం తెలుపుతామన్నారు. అదేవిధంగా హిందూ స్మశాన వాటికకు మున్సిపల్ నిధుల నుండి రూ.10లక్షల నిధులు కేటాయించడం, అలాగే ఈనెల 16వ తేదిన మున్సిపాలిటీ మంత్రి డోన్ పట్టణానికి విచ్చేయుచున్నందున పట్టణంలో ప్రజలకు కావాలసినటువంటి మౌళిక వసతుల కోసం నివేదిక తయారు చేయాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్, డిఈ రఘు, ఏఈ సురేష్, ఆర్ఓ, టౌన్‌ప్లానింగ్, అకౌంట్ సెక్షన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన చైర్మన్ సప్తశైల రాజేష్

# బాధిత కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ




బాధితురాలు లక్ష్మీదేవిక చెక్కును అందచేస్తున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం షరీన్ నగర్‌కు చెందిన కాశపోగు లక్ష్మీదేవిక ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.5లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి బుధవారం అందచేశారు. షరీన్ నగర్‌లో ఇటీవల టిడిపి నాయకుడు కాశపోగు సంజన్న దారుణ హత్యకు గురయ్యారు. దీంతో నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి సంజన్న హత్య సమాచారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా సిఎం చంద్రబాబు స్పందించి మృతుడు సంజన్న కుటుంబానికి సిఎం సహాయ నిధి నుంచి రూ. 5లక్షలు మంజూరు చేశారు. ఈ చెక్కును మృతుడు సంజన్న భార్య లక్ష్మీదేవికి ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి తరుపున ఆమె తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మృతుడు సంజన్న కుమారుడు కార్పొరేటర్ జయరాముడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

### ఎంపిడిఓ దస్తగిరి




**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని బండి ఆత్మకూరు ఎంపీడీవో దస్తగిరి తెలిపారు. బుధవారం సింగవరం పెద్దదేవలాపురం సచివాలయాలను ఎంపిడిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో ఉద్యోగుల హాజర రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు నినేత సమయంలో విధులకు హాజరు అవ్వాలని సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. అంతకంటే ముందు సింగువరం గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వచ్చిన రోగులకు వైద్య సిబ్బంది అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏఎన్ఎం ఆశ వర్కర్లకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు బాలకృష్ణ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

# సౌభాగ్య పౌండర్ సేవించి యువతి మృతి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామానికి చెందిన పొగాకు లలితమ్మ (35) అనే యువతి సౌభాగ్య పౌండర్ సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. లలితమ్మ తల్లి నారాయణమ్మ తెలిపిన సమాచారం మేరకు బుధవారం ఉదయం లలితమ్మ సౌభాగ్య పౌండర్ సేవించి వాంతులు చేసుకుంటుండగా ఆమె తల్లి నారాయణమ్మ వారి బంధువులకు సమాచారం ఇచ్చి చికిత్స కోసం ఆళ్ళగడ్డ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్ళగా ప్రథమ చికిత్స అనంతరం నంద్యాలకు తీసుకెళ్తుండగా లలితమ్మలో ఏలాంటి చలనం లేనిది గమణించి తిరిగి ఆమెను ఆళ్ళగడ్డ ప్రభుత్వాసుపత్రికి తీసుకొని వచ్చారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే చనిపోయినట్లు తెలిపారని అన్నారు. దీనికి కారణం మృతురాలి భర్త నారాయణ మే 6వ తేదీన చనిపోయాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశ్యంతోనే లలితమ్మ ఈ పని చేసిందని వారి తల్లి సమాచారం ఇచ్చారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని భాస్కరాపురం గ్రామంలో బోయ రవణమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచు గోవిందు మృతదేహానికి నివాళులు అర్పించారు. సర్పంచు యూత్ రూ.5 వేలు, బోయ జయరాముడు రూ.5 వేలు మొత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. సర్పంచు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయాన్ని అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. నరసింహ, భూషన్న, నడిపి శ్రీరాములు, పరమేష్, తదితరులు నివాళులు అర్పించారు.

# పరిశుభ్రమైన త్రాగునీటిని అందించాలి



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌ల ద్వారా పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలని ఎంపీడీఓ మేరీ తెలిపారు. బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్‌తో కలిసి కొత్తపల్లి, వీరాపురం గ్రామాల్లో ఉన్న మినరల్ ఆర్ఓ ప్లాంట్‌లను పరిశీలించారు. ప్లాంట్‌ల వద్దనున్న పరిసరాలు, ట్యాంక్‌ల నిర్వహణ, క్లోరినేషన్ చేయు విధానాలను పరిశీలించారు. ఫిల్టర్ చేసేందుకు నీటిలో వినియోగించే లిక్విడ్ మోతాదును ఆరాతీశారు. అదే విధంగా ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మేరీ మాట్లాడుతూ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ప్లాంట్‌ల ద్వారా ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించాలని కోరారు. వీరి వెంట ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డి పార్థసారథి, పంచాయతీ కార్యదర్శి చాందిని, తదితరులు ఉన్నారు.

# దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి




**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో పని కోసం దరఖాస్తు చేసుకున్న అందరికీ పనులు కల్పించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలీల సంఖ్యను పెంచాలని అన్నారు. ఇంకుడు గుంతలు, పశువుల తొట్లు, వ్యవసాయ పంట కుంటలు, వేసవి సందర్భంగా కూలీలకు త్రాగునీటి సౌకర్యం, నీడ గురించి ఉపాధి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, ఏపీవో హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి



**నంద్యాల నూనెపల్లి, మేజర్‌న్యూస్ :** నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా కార్మి, కర్షకులు ఐక్యంగా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్య దర్శి వర్గ సభ్యుడు నాగరాజులు అన్నారు. బుధవా రం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షతన నంద్యాల గాంధీ చౌక్ హమాలీ యూనియన్ కార్యాలయంలో ఫాసిజంపై విజయం అనే అంశంపై జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభా కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో 1945 మే 9వ తేదీన జర్మనీలోని రష్యా సోవియట్ యూనియ న్‌పై దండయాత్రకు సిద్ధపడటం రష్యాలోని రెండు లక్షల అరవై మంది సైన్యం తిరుగుబాటు చేసి హిట్లర్ ఆత్మహత్యకు పాల్పడే విధంగా విరోచితమై నపోరాటం చేసి ఫాసిస్టు విధానాన్ని అంతం చేయ డం జరిగి నేటికి 80 సంవత్సరాలని తెలిపారు. ఇటలీ ముసోలిని, జర్మనీ హిట్లర్ ఫాసిజం విధానాన్ని అనుసరించి ప్రపంచమంతా తమ కాళ్ళ కింద ఉండాలి, చెప్పిందే చేయాలి అనే విధానాన్ని అనుసరించి అందులో భాగంగా రష్యాలోని సోవియట్ యూనియన్‌పై దండయాత్రకు హిట్లర్ బయల్దేరి రష్యా సోవియట్ యూనియన్ రెండు లక్షల అరవై వేల మంది ఎర్రసైన్యానికి తలవంచి ఘోర పరాజయాన్ని ఒప్పుకోలేక ఆత్మహత్య చేసుకొని చనిపోవడం, ఆ తరువాత జర్మనీని కూడా రష్యా ఆక్రమించుకొని ఎర్రజెండా రెపరెపలాడిం చడం, స్టాలిన్ నాయకత్వంలోని సోవియట్ యూనియన్ విజయం సాధించిందని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల మతోన్మాద చర్యలను తిప్పి కొట్టి లౌకిక వాదం బలాన్ని పెంచేలా పోరాటాలను విజయవంతం చేయాలని, జర్మనీలోని హిట్లర్ ఫాసిజంపై రష్యా సోవియట్ యూనియన్ స్టాలిన్ నాయకత్వంలోసాధించిన విజయం స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేయాలని ప్రజలంతా సంఘీభావం తెలిపి బీజేపీ విధానాలను మానుకో కపోతే హిట్లర్‌కు పట్టిన గతే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు పట్టిస్తామని వారు హెచ్చరించారు. పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు, పి వెంకటలింగం, జైలాన్, సుబ్బారావు, గోపాల్, 100 మందిపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

- కార్యకర్త మృతి పార్టీకి తీరనిలోటు
- పిల్లల భవిష్యత్తు బాధ్యతను తీసుకున్న ఎమ్మెల్యే



నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలనాగరెడ్డి



ఉసేని కుటుంబం పిల్లలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు కౌతాళం ఉసేని మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, మురళీరెడ్డి బుధవారం చిన్నభూంపల్లి గ్రామానికి చేరుకొని మృతిచెందిన ఉసేని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కౌతాళం ఉసేని మృతిచెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి అన్నారు. ఆయన మృతి వైకాపా పార్టీకి తీరనిలోటు అన్నారు. ఉసేని పిల్లలను, భార్యను ఓదారుస్తూ మేము అండగా ఉంటామని ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే పిల్లల భవిష్యత్తుకు, చదువుకోవడానికి తమవంతు సహకారాన్ని అందిస్తామని వారి బాధ్యత మేమే తీసుకుంటామని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి మనోధైర్యాన్ని ఇచ్చారు. మట్టి కర్చులకు 20వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లవకుశఈరన్న, బెట్టన్నగౌడు, నాడుగేని నాగరాజు, బసిరెడ్డి, దొడ్డి నర్సన్న, మాన్వి వెంకటేష్, గట్టు భీమయ్య, వడ్డే ఉలిగయ్య, తుంబిగనూరు ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ, నేర నివా రణే లక్ష్యంగా జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్‌ను బుధవారం నిర్వహించారు. గడిచిన 48 గంటల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 38 మంది, బహిరంగ మద్యం సేవించి 136 మందిపై కేసులు నమోదు చేశారు. అలాగే జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, తదితర అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. నాటుసారా, అక్రమ మద్యం విక్రయదా రులపై మూడు కేసులు నమోదు చేసి 30 లీటర్ల నాటుసారా, 39 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. గత 48 గంటల్లో మోటారు చట్టం అతిక్రమించి వాహనాలు నడిపిన 599 మందిని గుర్తించి రూ. 4,62,265లు జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. అలాగే 131 మంది నుంచి రూ.64,210లు జరిమానా రికవరీ చేయడం జరిగిందన్నారు. రాత్రి వేళ అనవసరంగా తీరగరాదని తెలిపారు. అనుమానితుల నుంచి వేలిముద్రలు సేకరించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కల్పించారు.



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

# హోంగార్డ్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



హోంగార్డ్‌కు ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** హోంగార్డ్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. హోంగార్డ్ యూనిట్ పరిశీలనలో భాగంగా హోంగార్డ్‌ల కవాతును కమాండెంట్ మహేష్ కుమార్ పర్యవేక్షించి దర్బార్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు హోంగార్డ్ కమాండెంట్ మహేష్ కుమార్ హోంగార్డ్ యూనిట్‌ల పరిశీలనకు నంద్యాల జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా హోంగార్డ్‌ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కవాతు చక్కగా నిర్వహించిన 60 హోంగార్డ్‌లను అభినందించారు. అనంతరం హోంగార్డ్‌లకు దర్బార్ పెరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ హోంగార్డ్‌ల సంక్షేమానికి ఎస్పీ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి హోంగార్డ్‌కు వ్యక్తిగత ప్రమాద భీమా పాలసీకి రూ. 3,95,000లు అందజేయడం జరిగిందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి హోంగార్డ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని లేకపోతే కలిగే నష్టాలను వివరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ డిఎస్పీ ప్రసాద్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లు మంజునాథ్, సురేష్ బాబు, ఆర్ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉషూ పోటీలలో కర్నూలుకు ప్రథమ స్థానం



బహుమతులు సాధించిన విద్యార్థులతో జిల్లా ఉషూ అసోసియేషన్ సభ్యులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఉషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడురోజులుగా బి క్యాంపులో టీజీవి కళ్యాణ మండపంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉషూ పోటీలలో కర్నూలు జిల్లాకు చెందిన క్రీడాకారులు అన్ని కేటగిరిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారు. రెండో స్థానంలో గుంటూరు జిల్లా జట్టు, మూడో స్థానంలో ఈస్ట్ గోదావరి జిల్లా జట్టు నిలువగా, నాల్గో స్థానంలో విశాఖపట్నం జిల్లా జట్టు నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా ఉషూ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ శర్మ, రాష్ట్ర ఉషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహారావు, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉషూ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాసులుతో కలిసి గెలుపొందిన క్రీడాకారులకు వ్యక్తిగత బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించి రానున్న రోజుల్లో మరింత ప్రతిభ చాటాలన్నారు.

# ఉద్యానవన పంటల సాగుతో రైతులకు ఆర్థిక అభివృద్ధి - ఎంపిడిఓ



కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ శ్రీనివాసులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఉద్యానవన పంటల సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లొద్దిపల్లె, మీదివేముల, ఉయ్యాలవాడ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. హార్టికల్చర్ సాగు కింద ఉద్యానవన పంటలను జాబ్‌కార్డు కలిగి ఉండే ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులందరు సాగుకు అనుకూలమైన పంటలను వేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం మొక్కలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఏపిఓ మద్దేశ్వరమ్మ, ఆయా గ్రామాల పంచాయతీ, కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిడిసిడి 3.0 సర్వేను తనిఖీ చేసిన నోడల్ ఆఫీసర్




సంచార చికిత్స కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న నోడల్ ఆఫీసర్

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టంగుటూరు , కైప, మీరాపురం, తమ్మడపల్లె ఆరోగ్య కేంద్రాలను గురువారంనాడు ఆర్.బి.ఎస్.కె నోడల్ ఆఫీసర్ కాంతారావు నాయక్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తమ్మడపల్లెలో సంచార చికిత్స కేంద్రాన్ని పరిశీలించారు. కాంతారావుతోపాటు డాక్టర్ శివశంకరుడు ఆయా గ్రామాలను సందర్శించారు. అందులో భాగంగా 3.0లో భాగంగా 100శాతం సర్వే చేయాలని డయాబెటిక్ , క్యాన్సర్‌కు సంబ ంధించిన పరీక్షలను పకడ్బందీగా చేయాలని అ.బ ఐడీలు పెంచాలని తెలిపారు. సంచార చికిత్స సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..గిత్త

- ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే - ఎమ్మెల్యేను సన్మానించిన గ్రామ సర్పంచ్



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ ,గ్రామీణ ప్రాంతాల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు . బుధవారం మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో నివాస స్థలాలు లేని పేదలకు ఇల్లులేని వారికి 2019లో మంజూరుఅయిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే జయసూర్య పట్టాలు పంపిణీ చేశారు ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ నవీన్ కుమార్, నాయకులు ఓబుల్ రెడ్డి, మోహన్ రెడ్డి, హరీష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవిబాబు, అనిల్, ఆచారి మరియు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఏపిఎస్ఎస్‌డిసిఎల్ ఛైర్మెన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



మహిళ నుండి వినతులను స్వీకరించిన సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిషలు కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ప్రజా సమస్యల వినతులు స్వీకరణ, ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధిష్టానం ఆదేశాల మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌తో కలిసి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం వారి సమస్యలను సంబందిత అధికారులకు వివరించి వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు.

## పెండేకల్లు ఆర్‌ఎస్‌లో ప్రారంభమైన దస్తగిరి స్వామి ఉరుసు



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం పెండేకల్ ఆర్ఎస్ గ్రామం వెలసిన శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ మహబూబ్ సుభాహాని దస్తగిరి స్వామి ఉరుసు బుధవారం నుండి 16 వరకు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.బుధవారం గంధం, 15 ఉరుసు, 16న జియారత్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదము పొందాలని పెద్దలు తెలిపారు.

## ఏపీఆర్‌జేసి ప్రవేశ పరీక్షల్లో పిఆర్.పల్లె విద్యార్థినీ ప్రతిభ



విద్యార్థినీ పాయసం లహరి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఏపిఆర్‌జేసి ప్రవేశ పరీక్షల్లో మండల పరిధిలోని పిఆర్.పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ లహరి రాష్ట్ర స్థాయి 1162 ర్యాంక్ సాధించినట్లు పాఠశాల హెచ్ఎం పి.శ్రీధర్‌రాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పిఆర్.పల్లె గ్రామానికి చెందిన రైతు పాయసం బాలరంగారెడ్డి, ఆదిలక్ష్మిల కుమార్తె పాయసం లహరి గతపదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 570-600 మార్కులతో (95శాతం) ఉత్తీర్ణత సాధించిందని, అలాగే ఎటువంటి కోచింగ్ లేకుండా తన స్వశక్తితో వ్రాసిన ఏపిఆర్‌జేసి పరీక్షలలో రాష్ట్రస్థాయిలో 1162 ర్యాంక్ సాధించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థినీ పాయసం లహరిని హెచ్ఎం శ్రీధర్‌రాజుతో పాటు ఉపాధ్యాయులు, విద్యా కమిటీ ఛైర్మన్, సభ్యులు, గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

# గ్రంథాలయం తనిఖీ



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు గ్రంథాలయంను బుధవారం జిల్లా కార్యదర్శి కాటం ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇంచార్జి హరికృష్ణ పాల్గొన్నారు.

## కుళాయిల్లో మురుగునీరు - స్పందించిన కమీషనర్

యుద్ధ ప్రతిపాదికన చర్యలు

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :**
బేతంచర్ల పట్టణంలోని సంజీవ్ నగర్ కాలనీలో డ్రైనేజీ కాలువ దెబ్బతినడంతో మురుగునీరు పైపు లైన్ లోకి వెల్లుతుందని 12వ వార్డు మునిసిపల్ కౌన్సిలర్ తోమాల విజయలక్ష్మి భర్త రామ్మూర్తి కమిషనర్ హరిప్రసాద్ కు తెలియచేశారు.కమిషనర్ హరిప్రసాద్ యుద్ధ ప్రతిపాదికగా మునిసిపల్ సిబ్బంది వెంటనే పంపించి సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా అదే కాలనిలో మరొక చోట పైప్ లైన్ వాల్ దెబ్బతినడంతో వెంటనే కొత్త వాల్ ను అమర్చి సమస్యను పరిష్కరించామని తెలిపారు.

# ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న పీడీ

**మిడుతూరు,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దశరథ రామయ్య అధ్యక్షతన బుధవారంసమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా డ్రామా పీడీ వెంకటసుబ్బయ్య హాజరయ్యారు.ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలని పిడి సూచించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న పనుల గురించి సమీక్షించిన ఆయన వచ్చే వారం చేపట్టబోయే పనుల గురించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు4000 మందికి పని కల్పించాలని ఆదేశించారుఈ నేపథ్యంలో పనులు కోరిన ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను పంచాయతీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌కు టార్గెట్‌లను నిర్దేశించినట్లు పేర్కొన్నారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో కూలీలకు విధిగా పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ వుండే విధంగా కూలీలతోపనులు చేయించాలన్నారు.ముఖ్యంగా ఫారం ఫండ్స్, కంపోస్ట్ ఫిట్స్‌పశువులనీటితొట్టిలో పండ్లతోటలు పరిశ్రమలకు,100ఎకరాలో పారిశ్రామికంగా పనులకు గుర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని ఒక పనులను సోమవారం లోపల పూర్తి చేయాలని పిడివెంకటసుబ్బయ్య సూచించారు.ఈ సమావేశంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో నాగమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లుఆపరేటర్లు, వివిధగ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

నూతన ఎంపీపీ దేశాయ్ లక్ష్మీదేవమ్మ



వీర జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దుర్తిరూరల్, మేజర్ న్యూస్ :** మండల అభివృద్ధి సౌకర్యాల కల్పనకు మండల అధికారులుసహకరించాలని నూతనఎంపీపీ దేశాయి లక్ష్మీదేవమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుహాసినమ్మఆధ్వర్యంలోఎంపీపీదేశాయ్ లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ముందుగా ప్రజాప్రతినిధులు, మండల అధికారులు వీరజవాన్ మురళినాయక్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించి,నిమిషం పాటు మౌనం పాటించిశ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలోని పథకాల నిర్వహణ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఎప్పటిలాగే జెడ్పీటీసీ సభ్యుడు దాదిపోగు 'సుంకన్న మాదిగ మండలంలోని పలు సమస్యలను లేవనెత్తారు. పట్టణంలో కుక్కలు బెడద సంతలో పశువుల బెడద. ప్రధాన రహదారి ప్రక్కన గుంతలు, అనధికార విద్యుత్ కోతలు, ఎన్ఆర్ఈజీఎస్‌పనుల బిల్లులు, తదితరాలపై అధికారులను నిలదీశారు. ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని సంబంధితఅధికారులు బదులిచ్చారు. రామళ్లకోటలో 6ఏళ్ల క్రిందట నిర్మించుకున్న గోకులం షెడ్లకు బిల్లులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఎస్. పేరేముల సర్పంచ్ వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ పనుల విషయంపై సమస్యలున్నాయని తగు పరిష్కారం చూపుతామని ఎంపీడీవో, ఏపీఓ లక్ష్మన్న సమాధానమిచ్చారు. 22 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, వాటి నూతన భవన నిర్మాణాలకు రెవిన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాలు చూపాలని ఐసీడీఎస్ రామళ్లకోట సెక్టార్ సూపర్వైజర్‌శ్రీదేవి కోరారు. ఎప్పటిలాగే మైనర్ ఇరిగేషన్. రవాణా శాఖ, ఆర్ అండ్ బి,ఎక్సైజ్, ఉద్యాన, మత్స్యశాఖ అధికారులు హాజరుకాకపోవడంపై ఎంపీడీఓ సంబంధిత అధికారులకు వివరణ కోరనున్నట్లు తెలిపారు.సమావేశంలో తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీటీసీ వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి,కోఆప్షన్ మెంబర్ మాలిక్షాష, ఈఓఆర్డీ రవికిశోర్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవు



పట్టుబడిన మద్యం ప్రియులను కోర్టుకు హాజరు పరిచిన దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవని జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా అన్నారు. బుధవారం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీసులు డ్రంక్అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంక్అండ్ డ్రైవ్‌లో ఇద్దరు పట్టుబడగా, ఓపెన్ డ్రింకింగ్‌లో 6మందిపై కేసులు నమోదు చేయగా కర్నూలు జెఎఫ్‌సిఎం కోర్టు మేజిస్ట్రేట్ డ్రంక్ అండ డ్రైవ్ కేసులో రూ. 10వేలు, ఓపెన్ డ్రింకింగ్‌లో రూ. 1000లు జరిమానా విధించినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

# ఉగ్రవాదులను మట్టుపెట్టిన భారతసైన్యం



**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ ః** గత కొంతకాలంగా భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న ఉగ్రవాద సమస్యను ఆపరేషన్ సింధూర్‌తో ప్రధాని మోడీ మట్టుపెట్టారని శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి కొండయ్య తెలిపారు. టీజీవి కళాక్షేత్రంలో గత ఐదురోజులుగా జరుగుతున్న జై జవాన్ కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా బుధవారం రాత్రి పి కొండయ్య భరతమాత చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి జ్యోతి ప్రజ్వళన చేశారు. ఈ సందర్భంగా కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ శుక్రవారంతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. ప్రజల నుండి జై జవాన్ కల్చరల్ ఫెస్ట్‌కు మంచి స్పందన వస్తుందన్నారు. అలాగే ప్రజల్లో చైతన్యం ఏర్పడిందన్నారు. అనంతరం ముఖ్యఅతిథులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి కొండయ్య మాట్లాడుతూ యావత్ భారతదేశం నేడు సైనిక శక్తిని కొనియాడుతుందన్నారు. మన రాయలసీమ వాసి మురళీ నాయక్ వీరమరణం బాధాకరమన్నారు. దేశం కోసం మరణించిన ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గాయని సుధారాణి గజల్స్, గాయకుడు హబీబ్ ఇబ్రహీం, చంద్రకంటి మద్దయ్య తదితరులు పాడిన దేశభక్తి గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. అంతకుముందు కరీముల్లా బృందం దేవిశ్రీ శిష్య బృందం దేశభక్తి నృత్య ప్రదర్శన చేసి తమ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో టీజీవి కళాక్షేత్రం కార్యవర్గ సభ్యులు యాగంటి సురప్ప, పి రాజారత్నం, జీవి శ్రీనివాస్‌రెడ్డి, కెవి రమణ తదితరులు పాల్గొన్నారు.

**నేడు హాస్య నాటిక ప్రదర్శన ః-** గురువారం రాత్రి టీజీవి కళాక్షేత్రం సభ్యులు సంఘ ఆంజనేయులు దర్శకత్వంలో బావా ఎప్పుడు వచ్చితివి అనే నాటికను ప్రదర్శిస్తారు. ఇందులో గొల్లపుడి రేణుక, చల్లా నవీన్ కుమార్, బి బాస్కర్, మామయ్య, సంఘ ఆంజనేయులు పాత్రదారులు ఉంటున్నారు. అంతుకుముందు నాగసాయి ప్రతి బృందం దేశభక్తి గీతాలను ప్రదర్శిస్తారు.



## జిల్లా స్థాయి చదరంగం పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం

**నిరంతర సాధన విజేతలుగా నిలుపుతుంది: డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాలటౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాలజిల్లా చెస్‌సంఘం నిర్వహణలో సంజీవ నగర్‌లో ఉన్న రామకృష్ణ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 11 సంవత్సరాల లోపు బాల బాలికలుకు జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు అంద జేయడం జరిగింది.నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, జిల్లా క్రీడా ప్రాదేశిక అధికారి నరసింహారాజు అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈసందర్భంగా జిల్లా క్రీడా అధికారి నరసింహరాజు మాట్లాడుతూ గెలిచిన వారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టుకోవడానికి,విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలుసాధించడానికి క్రీడా స్ఫూర్తితో కృషి చేయాలని కోరారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ కోచ్‌ల పర్యవేక్షణలో నిత్య సాధన చేయడంద్వారా క్రీడలలోఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. అంకితభావం,క్రమశిక్షణక్రీడాకారులకుచాలాఅవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మునిశేఖర్, జిల్లా క్రీడాభారతి కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ ,జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, ఆర్బిటర్ సుజాత పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:** 11 సంవత్సరాల లోపు ఓపెన్ విభాగంలో మొదటి స్థానం మన్విత్‌నాయక్ ,రెండవ స్థానం శివ కార్తికేయ సాధించగా,బాలికల విభాగంలో మొదటి స్థానం రిషిత బాయి,రెండవ స్థానం సాయి తేజస్ విజేతలుగా నిలిచి ట్రోఫీలు అందుకున్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారుఈ నెల 24 ,25 వ తేదీలలో నరసరావుపేటలో జరగబోవు రాష్ట్రస్థాయి 11 సంవత్సరాల లోపు ఓపెన్ మరియు బాలికల చెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పత్తికొండ శాసనసభ్యులు కె.యి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు ఆద్వర్యంలో స్థానిక గ్రామ టీడీపీ నాయకులు గ్రామ సర్పంచ్ ఓబులేసు, మాజీ ఎంపీపీ గురు స్వామి సమక్షంలో బుధవారం కర్నూలు సుశీల నేత్రాలయ వారి సౌజన్యంతో గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉద




యం 9 నుంచి 5 గంటల వరకు కొనసాగిన కంటి వైద్య శిబిరంలో 20 మంది శాస్త్ర చికిత్సకు ఎంపికైనట్లు డాక్టర్.తోట చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు కంటి సమస్యలతో బాధపడేవారికిపత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బి.చంద్రశేఖర్ బాలన్న, సంఘాల కృష్ణ,లక్ష్మణ్ స్వామి,ఏ.రంగ స్వామి, మైరాముడు, సురేష్,చంద్ర,అంజి తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఇంటర్ ఫలితాల్లో ఎస్‌డిఆర్ ఆకాంక్ష విద్యార్థుల విజయ కేతనం

**100 శాతం ఉత్తీర్ణత తో జిల్లాలో ఎస్ డి ఆర్ ఆకాంక్ష విద్యార్థులదే పైచేయి**





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సీబీఎస్ఈ 12 వ తరగతి ఫలితాల్లో ఎస్ డి ఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత విజయాన్ని అందుకున్నారు.కళాశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఎస్ డి ఆర్ మరోసారి తన ప్రాభవాన్ని నిరూపించుకుంది. ఈ సందర్భంగా ఎస్ డి ఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు కొండా రెడ్డి మాట్లాడుతూ ఇది ఎస్ డి ఆర్ టీం కృషికి, నిబద్ధతకి ప్రతిఫలమని తెలిపారు.పుదురు భువన్ తేజ 500 లకు 482 మార్కులు,లియామసాని దీక్షిత్ రెడ్డి 500 లకు 473 మార్కులు సాధించారు. 450 మార్కులకు పైగా 8మంది విద్యార్థులు, 400 మార్కుల కు పైగా 17మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 100శాతం ఉత్తీర్ణ త మరియు అత్యధిక మార్కులు ఎస్ డి ఆర్ విద్యాసంస్థల ప్రమాణాలను మరింత ఉన్నతస్థాయిలో నిలబెడుతోందన్నారు. తమవిద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

## భూలోకంలో దేవుళ్ళ కళ్యాణం చూడడం పూర్వజన్మ సుకృతం

**–ధ్వజస్థంభ ప్రతిష్ట, విగ్రహాల ప్రతిష్ట**
**– కనుల విందు చేసిన స్వామి, అమ్మవార్ల కళ్యాణం**



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దైవ లోకంలో దేవుళ్ళు చేసుకునే పెళ్ళిళ్లు చూసే భాగ్యం మానవ మాత్రులకు ఉండదని, భూలోకంలో దేవాలయాల్లో కళ్యాణ వేదికల్లో దేవుళ్ళకు చేసే కళ్యాణాలను చూడటం మమా భాగ్యమని ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో స్వామి, అమ్మవార్ల కళ్యాణం కనువిందు చేసింది. భూలోకంలో దేవుళ్ళ కళ్యాణం చూడటం పూర్వజన్మ సుకృతమేనని, కళ్యాణాలు ఎక్కడ జరిగినా పంచ దేవతా దంపతుల ఆశీర్వాదాలు కలుగుతాయని వేద పండితులు పేర్కొన్నారు. కొత్తపల్లె గ్రామంలో పూర్వం నామాల చెన్నకేశవ ఆలయం ఉండేదని,



గ్రామ పెద్దల సహకారంతో ప్రమోద చైతన్య స్వామి ఆశీస్సులతో అప్పట్లో దేవాలయ నిర్మాణం చేశారు. ఈ దేవాలయంలో హైదరాబాద్‌కు చెందిన షణ్ముఖం దంపతులు శ్రీదేవి, భూదేవి, లక్ష్మి చెన్నకేశవ స్వామి విగ్రహాలను 1979లో అందజేయగా అత్యంత వైభవంగా ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు.కాల క్రమేణా దేవాలయం దెబ్బతినడంతో దేవాలయాన్ని జీర్ణోదరణలో భాగంగా అప్పట్లో నెల రోజుల్లో దేవాలయాన్ని నిర్మించడం జరిగింది. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా ఆ దేవాలయంలో అంగరంగ వైభవంగా గణపతి, లోక్మి, రుద్ర, సుదర్శన, ధన్వంతరి, దత్తాత్రేయ, కాల భైరవ హోమాలు నిర్వహించారు. దేవతా విగ్రహాలకు, ధ్వజస్థంబాలకు జలాధివాసాలు, అభిషేకాలను, పూజా కార్యక్రమాలు వేదపండితులు సుధీంద్ర ఆచార్యులు, ప్రసన్న కుమార్, సోమశేఖర శర్మల బృందం అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం కొత్త చెన్నకేశవ స్వామి ఆలయం మూడో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం రూపురేఖలు మార్చి ధ్వజస్థంభం ప్రతిష్ట చేశారు. అశేష భక్తుల మధ్య నవ ధాన్యాలు, నవ రత్నాలు, పంచలోహాలు, పూజా సామాగ్రి వేసి ధ్వజస్థంభ ప్రతిష్ట చేశారు. నూతన చెన్న కేశవ స్వామి ఆలయంలో మరకత లింగం, మీనాక్షి అమ్మవారు, మహా దన్వంతర, కాల భైరవ, దక్షిణామూర్తి, దత్తాత్రేయ ఉషాఛాయా సమేత సూర్యభగవాన్, నాగ ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహోబిలం మఠం ప్రధాన అర్చకులు రమేష్‌స్వామి స్వామివార్ల ప్రత్యేక పూజల్లో పాల్గొనగా, గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరిరెడ్డి హోమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ వేడుకల్లో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు వాహిద్ హుస్సేన్, కేంద్ర పుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్‌రెడ్డి, అజయ్‌బాబు, టీడీపీ యువ నాయకులు భగవాన్ చౌదరి, పెద్దకొట్టాల శివనాగిరెడ్డి, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు సబ్సీడీ ఋణాలు మంజూరు



మాట్లాడుతున్న ఎంపీడీవో

**మిడుతూరుమేజర్ న్యూస్ :** మైనారిటీ కార్పొరేషన్ కింద మండలానికి 13 మందికి రుణములు మంజూరు కొరకు కలెక్టర్ రాజకుమారి గనియాఆదేశములు జారీచేసినట్లు ఎంపీడీవో దశరామయ్య తెలిపారు.మిడుతూరు మండలంలోని గ్రామాలకు సంబంధించిన బ్యాంకుల వారిగా వివరాలుయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందికొట్కూరు శాఖ కింద 07 మందికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మిడతురు క్రింద 06 మందికి రుణములు పొందుటకు అవకాశం కలదు కావున మైనార్టీ లకు సంబంధించిన వారు పై రెండు బ్యాంకుల యందు రుణములు పొందుటకుఆన్లైన్లో.25-05-2025 వరకు నమోదుచేసుకొనవలసినదిగా ఎంపీడీవో దశరథ రామయ్య తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**- చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ ,గ్రామీణ ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్‌ఎఫ్ )నుంచి మంజూరైన నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామానికి చెందినబన్నెలనిశాంత్ (తల్లి మల్లేశ్వరి)కి1,02,620/-రూపాయలకు సంబంధించిన చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీద అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నవీన్, తెదేపా నాయకులు హరీష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్యం లేని గ్రామాలే లక్ష్యం-ఈఓఆర్డీ ఈశ్వరయ్య స్వామి

**-మండలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్యం లేని గ్రామాలే లక్ష్యంగా పని చేయాలనీ గ్రామ స్థాయి అధికారులకు మండల ఈఓఆర్డి. ఈశ్వరయ్య స్వామి బుధవారం అన్నారు. ఈసందర్బంగా మండలంలో సి.బెళగల్, గుండ్రేవుల,ఇనగండ్ల గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులతో కలసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్యం పై సచివాలయ అధికారులు నిర్లక్ష్యం విడాలని సూచించారు. గ్రామాల్లో డ్రైనేజి, మురుగు కాలువలు, రోడ్లు,కాలనీలను ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వ హించాలని సూచించారు. చెత్తనుండి సంపద కేంద్రాలను వీనియోగంలోకి తేవాలని సూచి ంచారు. సి.బెళగల్ గ్రామంలో సర్పంచ్ పాండు రంగన్న తో కలసి శానిటేషన్ పనులును పరిశీలించారు.

### మైనారిటీ కో-ఆపరేటివ్ ద్వారా రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**



మండల ఎంపీడీఓ రాణెమ్మ

జిల్లా మైనారిటీ సర్వీస్ కో–ఆపరేటివ్ సహకార సంఘం ద్వారా రుణాలకు దరఖాస్తులను కోరడమైనదని బుధవారం ఎంపీడీఓ. రాణెమ్మ తెలిపారు. మండల మైనారిటీ ప్రజలు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకువాలని సూచించారు. అందుకు తెల్లరేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు ఖాతా వున్న మైనారిటీ ప్రజలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని, ఇందుకు మే–20 చివరి తేదని ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు.

### ఐదుగురు చిన్నారుల మృతిపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలంలోని మల్లేపల్లె చెరువులో ఈతకు వెళ్లి ఐదుగురు చిన్నారులు మృతి చెందడంపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటన చోటుచేసుకోవడం దురదుష్టకరమన్నారు. చిన్నారుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ వాడితే జరిమాన తప్పదు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**



షాపులు తనిఖీ చేస్తున్న సతీష్ కుమార్ రెడ్డి

బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిషేదంలో భాగంగా బనగానపల్లె ఈ.ఒ డిప్యూటీ ఎంపిడిఒ సతీష్ కుమార్ రెడ్డి బుధవారంనాడు కూరగాయల మార్కెట్‌లో కిరాణా వ్యాపారం నిర్వహిస్తున్న కుమార్ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించి వ్యాపారం నిర్వహిస్తుండగా తనిఖీ చేసిన సతీష్ కుమార్ రెడ్డి వారికి రూ.1000 రూపాయలు జరిమాన విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె గ్రామ పంచాయితీలో ప్లాస్టిక్ నిషేధంలో ఉందని వ్యాపారస్తులు ఎవరైనా ప్లాస్టిక్ కవర్లను ఉపయగిస్తే జరిమాన తప్పదని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

సూర్య
www.suryaa.com

గురువారం | 15 మే 2025

## భారీ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన

# ప్రజాభిప్రాయ సేకరణ



అర్జీలు తీసుకుంటున్న అధికారులు



ప్రజాభిప్రాయ సేకరణలో టీజీ వెంకటేష్



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న అధికారులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు రూరల్ పరిధిలోని గొందిపర్ల వద్ద ఉన్న టీజీవి శ్రాక్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు కోసం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ బుధవారం భారీ పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. గొందిపర్ల వద్ద టీజీవి శ్రాక్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేస్తుండడంతో కొంతమంది కాలుష్యం పేరుతో పరిశ్రమను అడ్డుకునేందుకు ప్రయత్ని స్తుండడంతో ప్రభుత్వ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. మొదటగా కొంతమంది ప్రజా సంఘాల నాయకులు, టీజీ వెంకటేష్‌కు గిట్టని వారు ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేందుకు ప్రయ త్నించారు. వారిలో ఈ తాండ్రపాడుకు చెందిన కిరణ్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, సహాయ కార్యదర్శి హుస్సేన్, సిఐటియు జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణతో పాటు మరి కొంతమంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారి అభిప్రాయాన్ని మెమోరాండం రూపంలో ఆర్డీఓకు అందచేశారు. ఆ తర్వాత మరికొంతమంది సిపిఐ నాయకులు దంబలం శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు కూడా తమ అభిప్రాయాన్ని తహాశీల్దార్‌కు ఇచ్చి బయటకు వెళ్లిపోయారు. అనంతరం అక్కడికి వచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు తమ అభిప్రాయాలను కూడా అధికారులకు రాతపూర్వకంగా తెలియజేశారు. మొదటి నుంచి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల తమ ప్రాంతంలో నీటి సమస్య, ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెబుతున్నారన్న కారణంగానే ఈ ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా టీజీవి శ్రాక్ లిమిటెడ్ కంపెనీ సిఎండి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఫ్యాక్టరీలు పెట్టడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదం ఉండదని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. ప్రజల శ్రేయస్సు కొరకు ప్రభుత్వం ఫ్యాక్టరీలకు అనుమతులు ఇస్తుందని వాటిని కొందరు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.

## కాబోయే వధూవరులకు బంగారు పుస్తెలు, పట్టువస్త్రాలు పంపిణీ



పుస్తెలు, పట్టువస్త్రాలు అందచేస్తున్న రాజ్యలక్ష్మి, శిల్పా భరత్‌లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 16న వివాహం చేసుకుంటున్న జంటలకు బుధవారం టీజీ స్వగృహంలో పట్టు వస్త్రాలు, కాలి మెట్టెలు, బంగారు తాళిబొట్టు పంపిణీ చేశారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం 75జంటలు ఈ నెల 16న వివాహంతో ఒక్కటి కానున్నారు. వీరందరికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి రాజ్యలక్ష్మి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సతీ మణి శిల్పా భరత్, మౌర్యలు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా 16న ఒక్క టయ్యే వారికి తమ కుటుంబం నుంచి సహాయ, సహకారాలు ఉంటాయని తెలి పారు. ఈసారి వివాహం చేసుకున్న వారికి ఒక్కొక్క జంటకి తాళిబొట్టు, పట్టు వస్త్రాలతో పాటు రూ.80వేలు నగదును కూడా అందచేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందని టీజీ కుటుంబ సభ్యులు తెలిపారు.

## కౌలు రైతులకు అవగాహన సదస్సులు



మాట్లాడుతున్న డిప్యూటీ తహాశీల్దార్ లక్ష్మి

**హాలహర్వి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హాలహర్వి లో రైతు సేవా కేంద్రంలో రైతులకు కౌలు రైతు దారులు గుర్తింపు అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి శివశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బుధవారం డిప్యూటీ తహాశీల్దార్ లక్ష్మి మాట్లాడుతూ కౌలు చేసుకునే రైతు అందరూ కూడా గుర్తింపు కార్డు తీసుకుంటే వాళ్లకి పంట నమోదు, రైతులకు విత్తనాలు ఎరువులు, పురుగుమందులు సబ్సిడీ ద్వారా అందుతాయని అన్నారు.ఎస్సీ,ఎస్టీ మరియు మైనార్టీ రైతులకు అన్నదాత సుఖీభవ కూడా వర్తిస్తుందని కావున కౌలు చేసుకునే ప్రతి రైతు కూడా గుర్తింపు కార్డులు తీసుకొని ఈ సదావకాశం వినియోగించుకోవాలని మండలంలోని రైతులకు తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తలుపులు తెరుచుకోని గ్రామ సచివాలయం

- 11.30 గంటలైన సచివాలయానికి రాని సిబ్బంది
- సచివాలయంలో కేవలం ఇద్దరంటే.. ఇద్దరూ ..
- మిగితా సిబ్బంది విధులకు డుమ్మా.. మరికొందరు వెటర్నరీ సెలవు పై వెళ్లినట్లు సమాచారం
- సిబ్బంది నిర్లక్ష్యం పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు..
- అయినా పట్టించుకోని అధికారులు




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవాడీ గ్రామంలో గ్రామ సచీవాలయం బుధ వారం రోజున ఉదయం 11.50 గంటలైన తలపులు తెరచుకోలేదు.. వివి ధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన కొంత మంది అధికారులు ఎవ్వరు రాలేదని అక్కడనుంచి వెనుదిరిగి పోతున్నారు. మరి కొందరు అధికా ులురాకకై ఎదురు చూస్తున్నారు. అయితే కేవలం ఇద్దరంటే ఇద్దరు మాత్రం తమ విధులకు హాజర య్యారు. అందులోఒకరు డిజిటిల్ అసిస్టెంట్. మ రోకరు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌మాత్రం హాజరైనట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామ సచీవాలయ సిబ్బంది మాత్రం తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహి స్తున్నారు. ఆయిన ఇంతవరకు ఏ అధికారి వీరిపై ఏలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. సిబ్బంది పని తీరుపై గ్రామస్తులు ఎంపిడిఓకు. పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఇంతవరకు వారిపై ఏలాంటి చర్యలు తీసుకోలేదనిగ్రామస్తులు మండల అధికారులపై ఒకింత అసహనం వ్యక్తంచేస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పం దించి జాలవాడీ గ్రామ సచీవాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని రెగ్యులర్ గా విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలు వురు గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఆశ వర్కర్ల నిరసన



**గడివేముల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గడివేముల ప్రభుత్వ వైద్యశాలలో ఆశా వర్కర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుతో దేశవ్యాప్తంగా మే 20న జరుగుతున్న జరిగే సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొని తమ డిమాండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. లేబర్ కోడ్సు ను రద్దు చేయాలి, కనీసం వేతనాలు 26 వేల రూపాయలు చెల్లించాలి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశాలుగా మార్చాలి, ఒప్పంద జీవో విడుదల చేయాలి, ఆశా నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి, పిహెచ్సి మీటింగ్ లకు టీఏ,డీఏలు ఇవ్వాలి, ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించరాదు. తమ డిమాండ్ల సమస్యలను నెరవేరేవరకు పోరాటం చేస్తామని ఆశ వర్కర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు చెన్నమ్మ, ఆశాబి, శ్యామల, మేరమ్మ, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించాలి




రైతు సదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ శాస్త్రవేత్త సుజాతమ్మ



శాస్త్రవేత్తలకు ప్రాజెక్టు వర్కు వివరిస్తున్న వ్యవసాయ విద్యార్థులు సేంద్రియ, ప్రకృతి

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** సేంద్రియ మరియూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను కృతిమ వ్యవసాయ పద్దతులతో అనుసంధించి తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులను సాధించడానికి రైతులు మెలుక సేవలు తీసుకోవాలని శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త రవీంద్రనాథ్ రెడ్డి, ఏరువాక కేంద్రం ప్రదాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాత కోరారు. బుధవారం గోనెగండ్ల మండలంలోని వేముగోడు గ్రామంలో ఏరువాక కేంద్రం, మరియూ శ్రీకృష్ణ దేవరాయ వ్యవసాయ కళాశాల విద్యార్థుల సంయుక్తంగా రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వరి లో యాజమాన్య పద్ధతుల గురించి వరిలో నూతన వంగడాల ఎంపిక గురించి వివరించారు. ఎరువులు, యాజమాన్యం పద్ధతులు, పురుగులు తెగుళ్లు, యాజమ్యా పద్ధతులను తెలిపారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోలన్నారు. రైతు ఉత్పత్తి సంఘాలు, వాటి ప్రావ ముఖ్యత, కేంద్ర ప్రభుత్వ రైతుల కోసం ప్రవేవపెట్టిన పథకాలను గురించి వివరించారు. వ్యవసాయ విద్యార్థులు వారి చివరి ఏడాది వారి ప్రాజెక్టు వర్క్ లో బాగంగా మూడు నెలలు పాటు వేముగోడు గ్రామంలో ఉంటూ రైతు పొలాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మహుమ్మదఖాద్రీ, రవికిషోర్, సోమ సుందర్, స స్మిత, ఏవో హేమలత, జాకీర్, రైతులు పాల్గొన్నారు.